విశాలాంధ్ర కృష్ణా జిల్లా

సైక్లింగ్‌తో ఆరోగ్యం పదిలం

వాడవాడలా 'ఆయుష్మాన్ భారత్' ర్యాలీ

మచిలీపట్నంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న జేసీ అపరంజిత సింగ్, బంటుమిల్లి, పెదపారుపూడిలలో సైక్లింగ్ ర్యాలీ

విశాలాంధ్ర, మచిలీపట్నం: మానసికదృఢత్వంతోనే క్యాన్సర్‌ను నివారించవచ్చని జాయింట్ కలెక్టర్ అపరంజిత సింగ్ అన్నారు. ఆయుష్మాన్ భారత్ లో భాగంగా సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పరాసుపేటలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బిపి, షుగర్, గుండె జబ్బులు, క్యాన్సర్ , ఇతర అసంక్రమిత వ్యాధులపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళవారం నిర్వహించిన (మెగా సైక్లాథాన్) సైకిల్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కి ఉత్సాహపరిచారు. 'వ్యాయామం చేయండి ... ఆరోగ్యంగా ఉండండి, యోగా ధ్యానం చేద్దాం... వ్యాధులను దూరం చేద్దాం' అంటూ నినాదాలు చేశారు. జిల్లాలో 357 వైయస్ఆర్ హెల్త్ క్లినిక్స్ ఉన్నాయని, వీటి ద్వారా ఇప్పటికే టెలికన్సల్టేషన్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్న విషయం గుర్తు చేశారు. ఆరోగ్యంగా ఉంటే అన్ని ఉన్నట్లే, వ్యాయామం చేయండి, ఫాస్ట్ ఫుడ్స్ మానండి ఆరోగ్యంగా ఉండండని జెసి సూచించారు. డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. గీతాబాయి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిఐఓ డాక్టర్ శర్మిష్ట, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది వివిధ కళాశాల విద్యార్థులు, ఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

విశాలాంధ్ర - బంటుమిల్లి : ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యాయామం చాల అవసరమని పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వి జయశ్రీ అన్నారు . ఆజాది కా అమృత్ మహోత్సవం లో భాగంగా మంగళవారంప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, విద్యార్థులతో కలసి గ్రామ పురవీధులలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లడుతూ ప్రతిరోజు సైకిల్ వ్యాయామం చేయడం ద్వారా రక్తపోటు ,డయాబిటీస్ ,క్యాన్సర్ ,గుండెకు సంబంధించిన వ్యాధులు నివారించవచ్చన్నారు. మన ఆరోగ్యం భద్రత మన చేతులలోనే ఉందన్నారు .ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయలన్నారు . అర్థ చలమయ్య ,హెల్త్ సూపర్వైజర్ ఎం ఏసుదాసు , ఆరోగ్యసిబ్బంది ,పాఠశాల అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాయామంతో రోగాలు దూరం

విశాలాంధ్ర, పెదపారుపూడి: సైకిల్ తొక్కండి ఆరోగ్యంగా ఉండండి అంటూ వైద్యులు సూచించారు. ఆయుష్మాన్ భారత్ లో భాగంగా సార్వత్రిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని యలమర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో డాక్టర్ కె. శ్రీనివాస్ రావు, డాక్టర్ జి. రాజేంద్రప్రసాదు ఆధ్వర్యంలో మంగళవారం పురవీధులలో విద్యార్థులచే సైకిల్ ర్యాలీనిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ గతంలో సైకిల్ పై ఎక్కువగా ప్రయాణం చేసేవారని అన్నారు. సైకిల్ తొక్కటం వలన ఆరోగ్యంగా ఉండేవారిని గుర్తు చేశారు. ఇప్పుడు మోటార్ సైకిల్, కారులు వాడటం వలన శరీరానికి శ్రమ తగ్గి అనేక వ్యాధులు బారిన పడుతున్నారని, అందువలననే సాధ్యమైనంతవరకు సైకిల్ ను ఉపయోగించి రోగాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. హెల్త్ సూపర్వైజర్ ఎమ్మెస్ కళ్యాణ్, ఏఎన్ఎం జ్యోతి, ఆశా వర్కర్ ఉష, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పమిడిముక్కల...

విశాలాంధ్ర , పమిడిముక్కల: ప్రతి వ్యక్తి రోజు వ్యాయామం కోసం కొంత సమయం కేటాయించాలని ఉదయం ముందు లేవటం వేడి నీరు తాగడం వ్యాయామం చేయడం వలన కొన్ని రోగాలు దరి చేరవని వీరింకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ పద్మజ అన్నారు. మంగళవారం గోరంకిలాకు ఆరోగ్య కేంద్రం పరిధిలోని పమిడిముక్కల మేడూరు ఐనపూరు చోరగుడి సచివాలయంలో కేన్సర్ షుగర్ బిపి గుండెపోటు తదితర వ్యాధులు నివారణ కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాయామం చేయడం వలన గుండెపోటు బి.పి షుగర్ సైకిలింగ్ కేన్సర్ యోగా వలన మనస్సు ప్రశాంతంగా వుండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు పాఠశాలల విద్యార్థులు ఈఓపిఆర్డి విజయ కుమార్ నాగరాజు రెవెన్యూ అధికారులు ఎస్ఐ సత్యనారాయణ ఎఎన్ఎమ్ లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

టూరిస్ట్ పోలీస్ స్టేషన్‌ల ప్రారంభం

విశాలాంధ్ర, మచిలీపట్నం: సీఎం జగన్ చేతుల మీదుగా వర్చువల్ విధానంలో మంగినపూడి, మోపిదేవి ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీస్ స్టేషన్ల ను మంగళవారం ప్రారంభించారు. సందర్శకుల భద్రత, సౌకర్యార్థం రాష్ట్రవ్యాప్తంగా 21 టూరిస్ట్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. పర్యాటకులకు భద్రత , వారికి కావలసిన పూర్తి సమాచారాన్ని అందిస్తూ, స్నేహపూర్వక పోలీసింగ్ అందించే లక్ష్యంతో మంగినపూడి బీచ్, మోపిదేవి దేవాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీస్ స్టేషన్లను సీఎం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. జిల్లా ఎస్పీ జాషువా మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి కుటుంబ సభ్యులతో సందర్శనీయ, దేవాలయాలను సందర్శించే భక్తుల పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఫ్రెండ్లీ పోలీసింగ్ కు ప్రధాన ప్రాముఖ్యత కల్పిస్తూ టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎస్పి ఆధ్వర్యంలో 7 గురు పోలీసు సిబ్బంది రొటేషన్ పద్ధతిలో విధులు నిర్వహిస్తూ భద్రతాపరమైన సేవలను 24 గంటలు అందిస్తారన్నారు.

ఆక్వాజోనేషన్ మ్యాప్‌లు సిద్ధంగా ఉంచండి

విశాలాంధ్ర, మచిలీపట్నం: జిల్లాలో ఆక్వా సర్వే ప్రతిపాదనలకు సంబంధించి ప్రతి గ్రామానికి ఆక్వాజోనేషన్ మ్యాప్స్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో ఆక్వాజోన్ రీసర్వే ప్రతిపాదనలకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఆక్వాజోన్ నిర్ధారణలో సర్వే ప్రతిపాదనలు నివేదిక సంబంధిత అధికారులు కమిటీకి సమర్పించగా, సదరు నివేదిక పై కమిటీ చర్చించింది. కలెక్టరు మాట్లాడుతూ ఆక్వా అనుమతులకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పక పాటించాలన్నారు. సిఆర్ జడ్ సమస్యలు ఉత్పన్నం కాకూడదని అన్నారు. సముద్రతీరం, నదీతీరం గల మండలాల్లో నిబంధనల మేరకు సిఆర్ జడ్ అధికారులు, భూగర్భజల వనరులశాఖ అధికారులు, రివర్ కన్జర్వేటర్, కాలుష్య నియంత్రణ అనుమతులు తప్పని సరిగా పొందవలసి ఉంటుందన్నారు. గ్రామ, మండల కమిటీలు ఆమోదం పొందిన పిదప జిల్లా కమిటీ ఆమోదం పొందాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ బి. నాగిరెడ్డి మాట్లాడుతూ నాన్ ఆక్వాజోన్లో, నదీతీరాల వెంబడి రివర్ కన్జర్వెన్సీలో నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువులు అక్రమ తవ్వకాలు నివారించాల్సిన అవసరం ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, కమిటీ సభ్యుల, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, జిల్లా జలవనరుల అధికారి కె. శ్రీనివాసరావు, భూగర్భజల వనరులశాఖ, సిఆర్ జడ్ అధికారులు, మత్స్యశాఖ ఎడీలు, ఎఫ్ఎవోలు పాల్గొన్నారు.

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరు మార్చడం దురదృష్టకరం

విశాలాంధ్ర, అవనిగడ్డ : విజయవాడలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరును మార్చడం దురదృష్టకరమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తపరిచారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు విజయవాడలో కళాక్షేత్రం ఏర్పాటుకు భారీ విరాళం అందించగా, జిల్లాలో తన పద పరిమాళలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహా కవి క్షేత్రయ్య పేరును కళాక్షేత్రానికి పెట్టాలని ఆ నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి తలచారని, ఆ నాటి నుండి తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంగా వెలుగొందుతున్న కళాక్షేత్రం పేరును మార్చడం తీవ్ర తప్పిదంగా బుద్ధప్రసాద్ వర్ణించారు. కవి క్షేత్రయ్యను అవమానించడమే అన్నారు. చరిత్ర తెలియని పాలకులు ఉంటే ఇలాంటి నిర్ణయాలే చేస్తారని మండలి అన్నారు. ప్రభుత్వం ఏమైనా కొత్త కట్టడాలు నిర్మించి వాటికి తమ పేర్లు పెట్టుకోవాలి గానీ, చరిత్ర లో నిలిచిపోయిన పేర్లు మార్చడం సిగ్గుచేటన్నారు. ఇకనైన ప్రభుత్వం వెంటనే జరిగిన తప్పును సరిదిద్దుకుని విజ్ఞతతో వ్యవహరించాలని అన్నారు.

తరకటూరులో ఇదేం ఖర్మ...

విశాలాంధ్ర- గూడూరు: టీడీపీ నియోజవర్గ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో తరకటూరు గ్రామంలో మంగళవారం ఇదేం -ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ తరటూరులో మంచినీటికి, సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అని అన్నారు. సొదరబోయిన ఏడుకొండలు, పోతన స్వామి, గోపి నాగబాబు, కట్ట మునేశ్వరరావు, ఎస్ ఏ బేగ్, బొర్రా శ్రీనివాసరావు,కాసగాని శ్రీనివాస్ రావు, కాట్రగడ్డ కృష్ణ, సాయిన సోమయ్య,సమ్మెట ఈశ్వరరావు, కాట్రగడ్డ సత్యనారాయణ, రత్నబాబు, కాట్రగడ్డ రాంబాబు, ఎర్ర పూత శివయ్య,అంబటి అయ్యప్ప, గళ్ళ ఆంజనేయులు, ఎండి రఫీ,లుక్కా ఏలేష్, కాట్రగడ్డ కోటేశ్వరరావు,మునగాల భాస్కర్,ఉడుముల నరేష్, గంజాల కృష్ణమోహన్, బేతాళ స్వామి,అట్లూరి శ్రీను, సుంకర మణికంఠ, మొహమ్మద్ హాఫిజ్, గోవాడ రాజశేఖర్, మురాల నాని, కొల్లూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నగదు రైతుల ఖాతాలో తక్షణమే జమ చేయాలి

విశాలాంధ్ర - బంటుమిల్లి : రైతులు పండించిన దాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతుల ఖాతాల్లో వెంటనె డబ్బులు జమచేయలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమెండుచేశారు . గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భవనము నందు మంగళవారం రైతుల సమస్యలపై సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరిశెట్టి మాట్లడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజులకే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ప్రకటించింది, కానీ దాదాపు 35 రోజులు అయినప్పటికీ, ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు పడకపోవటం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. హమాలీ చార్జీలు రవాణా చార్జీలు కూడా వేయాలని , రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కాల పరిమితి తో నిమిత్తం లేకుండా కృష్ణాజిల్లాలో అన్ని మండలాల్లోరైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలని అన్నరు . ఈ సమావేశంలో బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ ,రైతు సంఘం సీనియర్ నాయకులు సుబ్జానం జనార్దన్ రావు ,సమ్మెట నాంచారయ్య కంఠమనేని మురళీపాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన M/s.టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లి. (TCHFL)విజయవాడ బ్రాంచివారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు కృష్ణా జిల్లా, పమిడిముక్కల(మం), మేడూరు గ్రామం, డోర్.నెం.7-105 కాపురస్తులు కొక్కిలిగడ్డ ప్రసాద్ గారి కుమారుడు ఆనందరావు గారు ది.19-02-2022న సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.1264/2022 యస్.ఆర్.ఓ.గుణదల ద్వారా కొక్కిలిగడ్డ అమ్మాజీ వద్ద నుండి సెటిల్‌మెంటు దస్తావేజు పొంది ఆయన మాత్రమే సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నానని చెప్పి యున్నారు. సదరు కొక్కిలిగడ్డ అమ్మాజీ గారు వారి పూర్వీకుల వల్ల సంక్రమించిన ఆస్తిని కొక్కిలిగడ్డ ఆనందరావుగారికి పై సెటిల్‌మెంట్ దస్తావేజు ద్వారా రిజిష్టరు చేసిన దరిమిలా సదరు ఆస్తిని ఆనందరావుగారు స్వాధీనపరచుకొని సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్తికి ఎటువంటి లింకు డాక్యుమెంట్లు లేవని చెప్పి నాక్లయింటును ఋణంకొరకు సంప్రదించియున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై మంజూరు చేయు ఋణముపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్కేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు అక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు: కృష్ణాడి॥,ఉయ్యూరు సబ్.డి॥, పమిడిముక్కల(మం), మేడూరు గ్రామం రీ-సర్వే నెం.273/7, డోర్.నెం.5-94, చ.గ.145లు స్థలము అందలి ఆర్.సి.సి. డాబా ఇల్లు వగైరాలకు హద్దులు. తూర్పు:దీలి కోటేశ్వరరావుగారి స్థలము, దక్షిణం: పంచాయితీ రోడ్డు, పడమర: కొండవీటి నాగ భూషణం గారి స్థలము, ఉత్తరం: మెరకనపల్లి కుమారి గారి స్థలము.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సిఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ.సెల్: 9949533987
విజయవాడ, తేది: 06-02-2023

మైనార్టీలను ఆదుకున్న ఘనత జగన్‌దే

విశాలాంధ్ర, పమిడిముక్కల: రాష్ట్రంలో మైనార్టీలకు ప్రత్యేక స్థానం కల్పించి వారిని అన్ని విధాల ఆదుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం అలినఖీపాలెంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సినవన్నీ ఏర్పాటు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్నని జగనన్న విద్యా దీవెన జగనన్న కానుక వివాహ కానుకలు ఇచ్చి అన్ని వర్గాల వారిని ఆదుకుంటున్నారని తెలిపారు. ఇటీవల మండల స్థాయిలో సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించిన కొడమంచిలి మహేష్ కే రాంబాబు కే లక్ష్మయ్య ఎం మహేష్ పి వంశీ లను కన్వీనర్లుగా నియమించినందుకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ కి కృతజ్ఞత గా ఆయనని ఘనంగా సన్మానించారు. యేసుగు వెంకటరమణ కుమారి , శాంతి వెంకటేశ్వరరావు , మీర్జా సజాద్ అలీ కోఆప్షన్ సభ్యులు మీర్జా దియాన అలి కంభపు రాంబాబు మారపాక మహేష్ వైసీపీ నాయకులు ఏనుగు మస్తాన్రావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గొప్పదనాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలి

విశాలాంధ్ర - గుడివాడ : వైసీపీ గొప్పతనాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రచారం చెయ్యాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) పేర్కొన్నారు. స్థానిక రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో మంగళవారం గుడివాడ నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు కృష్ణా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ తోట రాజేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొడాలి నానిను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం జిల్లా కో-కన్వీనర్ తోట రాజేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కొడాలి నాని నాయకత్వంలో గుడివాడ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తామంతా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించిన కొడాలి నాని ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే నాని , పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసి తక్షణ చర్యలు తీసుకున్నారు.

గోవులను పూజించాలి

విశాలాంధ్ర - గుడివాడ : ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రణవాశ్రమం గోశాలలో గోమాతలకు ఆహారాన్ని అందించి వాటిని ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన మాచర్ల రామకృష్ణ (ఆర్కె) మాట్లాడుతూ కామధేనువుగా పిలువ బడే గోవులని ప్రేమించడము, పూజించడము ఆరోగ్యానికి, మనస్సుకి ఉత్తేజాన్ని కలిగిస్తాయిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు అర్జా ప్రసాద్, వంగపండు బ్రహ్మాజీ, వాకర్స్ ట్రస్ట్ చైర్మన్ లింగం చిట్టిబాబు, ప్రాజెక్టు చైర్మన్ బొప్పన కుటుంబరావు, ఉపాధ్యక్షులు ఆర్కే రామకృష్ణ, రామధేను వేణు, మున్నలూరి రామకృష్ణ పొన్నూరి సత్యనారాయణ, జ్ఞాన్ చంద్ జైన్, చందన వేణుగోపాల్ నాయుడు, లక్ష్మణ రావు, మీరా షరీఫ్ , అయ్యప్ప, జాలివాకర్ నార్నే రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులపై చిన్న చూపు తగదు



విశాలాంధ్ర - ఘంటసాల : సమాజంలోని కుష్ట వ్యాధి వ్యాది గ్రస్తులను చిన్నచూపు చూడరాదని వారి పట్ల ప్రజలందరూ ప్రేమతో మెలగాలని కృష్ణాజిల్లా వైద్య శాఖ అధికారిని జి గీతాబాయి అన్నారు. ఘంటసాల మండలం ఘంటసాలపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతభాయ్ మాట్లాడుతూ సమాజంలో కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని, అందరిలా కలసిమెలసి ఉంటూ మందులు ద్వారా వ్యాధిని తగ్గించుకోవచ్చని సూచించారు. పి.హెచ్.సి.ల పరిధిలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నప్పుడు అనుమానం ఉన్న వారిని డాక్టర్లకు చూపించి పరీక్షలు చేయించి మందులు ఇప్పించాలని కోరారు. అనంతరం విజయవాడకు చెందిన పెయింటర్స్ మర్చంట్ అసోసియేషన్ సహకారంతో 150 మంది కుష్టు, టీబీ వ్యాధిగ్రస్తులకు దుప్పట, ప్లేట్లు గ్లాసులు, పౌష్టికాహారం గీతభాయ్ పంపిణీ చేశారు. టీబీ, లెప్రసి, ఎయిడ్స్ కంట్రోల్ జిల్లా అధికారి వెంకట్రావు, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ పిఎస్ రాజు, ఘంటసాల పాలెం సర్పంచ్ దోనే రజిని, ఘంటసాలపాలెం, ఘంట సాల, శ్రీకాకుళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు ప్రతిభా భూషణ్, నిఖిత, వి.ప్రమోద్ కుమార్, టి.వెంకటేశ్వర రావు, డి.దుర్గాభవాని, ఆయా పిహెచ్సీల వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు పొలాల పరిశీలన

విశాలాంధ్ర, కూచిపూడి: మొవ్వ మండలం పెదపూడి సచివాలయ పరిధి లోని యద్దనపూడి గ్రామంలో ఈ-పంట నమోదైన పొలాలను మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. రైతుల దగ్గర నుంచి సాగుచేసిన ఖరీఫ్, రబీ పంటల వివరాలను సేకరించారు. ఈక్రాప్ బుకింగ్. కోసం నియమించబడిన వీఆర్వో, వి ఏ ఏలు క్షేత్రస్థాయిలో పంటల నమోదు చేసిన సంఘటనల వివరాలను కూడా ఆయా రైతుల ద్వారా సేకరించారు. ఆత్మ సంచాలకులు డి. ప్రమీల, మొవ్వఏడిఏ ఎస్. శ్యామల, ఏవో కె .శివప్రసాద్, సచివాలయ వ్యవసాయ సహాయకురాలు ఎం. నాగ శ్రావణి, విఆర్ఓ జె. కోటేశ్వరరావు, యద్దనపూడి ఆయకట్టు రైతులు పలువురు పాల్గొన్నారు.

'మహాశివరాత్రి' విజయవంతానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర - మోపిదేవి: దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన పెదకళ్లేపల్లిలో ఈ నెల 18, 19 తేదీల్లో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టిగా కృషి చేద్దామని మచిలీపట్నం ఆర్డీవో ఐ.కిషోర్ చెప్పారు. మంగళవారం ఉదయం శ్రీ దుర్గానాగేశ్వరస్వామి దేవస్థానం కళ్యాణ మండపంలో వ మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో ఆర్డీవో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆయా శాఖలు ఉత్సవాలకు సం బంధించి చేస్తున్న ఏర్పాట్లు వివరించారు. పెదకళ్లేపల్లిలోని కృష్ణానది వద్ద పిండ ప్రదానం, పుణ్యస్నానాలు ఆచరించేందుకు వివిధ ప్రాంతాల నుంచి 2 లక్షలకుపైగా భక్తులు విచ్చేస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మూడు స్నానఘాట్లు, ఘాట్లలో ప్రమాదాలకు తావు లేకుండా గజ ఈతగాళ్లతో బోట్లలో నిరంతరం గస్తీ ఏర్పాటు చేయటం, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తుంటారన్నారు. ఉచిత వైద్యశిబిరాలు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కరకట్టపై జంగిల్ క్లియరెన్స్ చేయటం, భక్తుల సౌకర్యార్థం కృష్ణానదిలో జల్లు స్నానం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్పి శాఖాధికారులు వివరించారు.మంచినీటి వసతి పుష్కలంగా ఏర్పాటు చేయాలన్నారు.మంచినీరు అందించేందుకు ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఆర్డీవో ఆర్ డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. దుర్గానాగేశ్వరస్వామి దర్శనం సత్వరం కలిగేలా ప్రత్యేక బారికేడింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్పంచ్ రజా సంధ్యారాణి, ఎంపిడివో పార్వతీ, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాం జనేయులు, ఎంపిటిసి ఆషాదేవి, ఎస్టేట్ దేవాలయాల సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ పర్యవేక్షకులు చెన్నకేశవ, రమణ, వీఆర్వోలు వేణు, కవిరవ ణ, గ్రామస్థులు అరజా వెంకటేశ్వరరావు, అరజా కిరణ్ కాంత్, కేతరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్తేరు రాణి కుటుంబానికి టీడీపీ అండ

విశాలాంధ్ర - గుడివాడ : తాడేపల్లిలో హత్యకు గురైన దళిత బాలిక స్వగ్రామమైన నందివాడ మండలం జొన్నపాడులో బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ,టిడిపి నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రభుత్వ చేతకానీతనం వల్ల అమాయక ఆడబిడ్డలు మాణ, ప్రాణాలు కోల్పోతున్నారని విమర్శించారు. సాక్షాత్తు సీఎం ఇంటికి కూతవేటు దూరంలోనే దళిత బాలికను హత్య చేయడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి టిడిపి అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం టీడీపీ తరఫున రెండు లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంభ సభ్యులకు అందజేశారు.

తాడేపల్లి సీఎం నివాసం సమీపంలో హత్యకు గురైన దళిత, అందబాలిక ఎస్తేరు రాణి అంత్యక్రియలు స్వగ్రామం నందివాడ మండలం జొన్నపాడులో జరిగాయి. తొలుత మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. నాగరాజు, పోలాసి ఉమా, రమేష్ చౌదరి, దేవేంద్రుడు మరియు అసిలేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

హత్యపై టీడీపీ ఖండన

ఎస్తేరు రాణి అనే దివ్యాంగురాలు పై కుక్కల రాజు అనే దుర్మార్గుడు అసభ్యకరంగా ప్రవర్తించి గంజాయి మత్తులో హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభ వంతల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు అన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ,న సీఎం ఇంటికి కోతవీడు దూరంలోనే ఇలాంటి సంఘటనలు జరిగితే, మిగతా రాష్ట్రం పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగ మచిలీపట్నం పార్లమెంట్ అధికార ప్రతినిధి కొడాలి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు నిమ్మగడ్డ కృష్ణారావు, బొర్రా శ్రీనివాసరావు, దేవేంద్రుడు, గోపాలకృష్ణ, మరియదాసు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎస్తేరు రాణీ దారుణ హత్యకు నిరసనగా జొన్నపాడు గ్రామంలో రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ధర్నా చేయాలనీ నిర్ణయించడంతో పోలీసులు గుడివాడ నియోజక వర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు తూము పద్మజ, అసిలేటి నిర్మల గృహ నిర్బంధం చేసినందులకు నిరసన తెలియజేస్తూ, టీడీపీ గుడివాడ నాయకులు దింట్యాల రాంబాబు, పోలాసీ ఉమా, ఎం. రమేష్ చౌదరి, గోవాడ శివ తదితరులు మద్ధతుగా కలవటం జరిగింది.

కార్ల స్టాండ్‌కు స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర, అవనిగడ్డ : చల్లపల్లి లోని కార్ల స్టాండ్ కు స్థలాన్ని కేటాయించాలని కార్ల స్టాండ్ యూనియన్ సభ్యులు మంగళవారం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. సింహాద్రి రమేష్ బాబు కార్యాలయంలో యూనియన్ సభ్యులు సింహాద్రిని కలిసి గతంలో కార్ల స్టాండ్ ఉన్న స్థలములో ప్రస్తుతం సచివాల నిర్మాణం జరుగుతుందని కార్ల స్టాండ్ నిమిత్తం వేరొక ప్రాంతంలో స్థలాన్ని కేటాయించాలని విన్నవించుకోగా, శాసనసభ్యులు వెంటనే స్పందించి చల్లపల్లి రెవెన్యూ అధికారికి స్థలం కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు.

సంజీవయ్యను మరువలేం

విశాలాంధ్ర, అవనిగడ్డ : భారతదేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యను రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోవడం విచారకరం అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. దామోదరం సంజీవయ్య 102 వ జయంతిని పురస్కరించుకుని గాంధీక్షేత్రంలో సంజీవయ్య చిత్రపటానికి మండలి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడైన తొలి దళితుడు కూడా సంజీవయ్య అని రెండు సంవత్సరాల క్రితం ఆయన శత జయంతి జరిగితే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకపోవడం తీవ్ర తప్పిదం అని అన్నారు. దేశంలో మొదటి సారిగా దళితుడిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత తెలుగువారిదే అన్నారు. 39 సంవత్సరాల చిన్న వయస్సులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. యాసం చిట్టిబాబు , కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, ఘంటశాల రాజమోహన్‌రావు, మెగావత్తు గోపి, యలవర్తి చిన్న, బర్మా శ్రీను, బండే రాఘవ పాల్గొన్నారు.

మహాశివరాత్రికి భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర, అవనిగడ్డ : ఈ నెల 18న మహాశివరాత్రిని పురస్కరించుకుని పాతఎడ్లంక లో వేంచేసి ఉన్న బాలకోటేశ్వర స్వామి తిరునాళ్ళ ఏర్పాట్లను ఈవో పి సీతారామయ్య మంగళవారం పరిశీలించారు. స్నాన ఘాట్లు, గజీతగాళ్లు, క్యూలైన్ల ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆలయ చైర్మన్ , సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర, కూచిపూడి: దీర్ఘకాలిక వ్యాధులైన బి.పి, మధుమేహం, క్యాన్సర్ లాంటి రోగాల పట్ల అశ్రద్ధ వహించకుండా సత్వరం చికిత్సలు చేయించుకోవాలంటూ మంగళవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని మొవ్వ, నిడుమోలు పీ హెచ్ సిల పరిధిలోగల 16 సచివాలయాలలోని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులతో నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. కూచిపూడి లో వైద్యులు డాక్టర్ ఎం వేదరాజ్, మొవ్వలో డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి, నిడుమోలులో డాక్టర్ సోమరాజు ల ఆధ్వర్యంలో నినాదాలతో నిర్వహించిన ర్యాలీలతో గ్రామాలు మారుమోగయి. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ డి శంకర్రావు, సూపర్వైజర్స్ ఎం నాగేంద్రరావు, ఎం విజయకుమార్, ఆరోగ్య కార్యకర్త కే రామాంజనేయులు, ఏఎన్ఎంలు డి వసుంధర, జి సమిత, ఎం జ్యోతి, హెచ్ఎం అన్నే లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

ఇంటి పన్ను నూరుశాతం వసూలు చేయండి

విశాలాంధ్ర, కూచిపూడి: మొవ్వ మండలంలోని నిడుమోలు గ్రామపంచాయతీని ఉయ్యూరు డివిజనల్ పంచాయతీ అధికారిణి జి. సంపత్ కుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సచివాలయ సిబ్బంది పనితీరును, వాలంటీర్ల సేవలను సమీక్షించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలు పంపిణీ పై ఆరా తీశారు. అలాగే ఇంటి పన్ను వసూలు వివరాలను తెలుసుకొని నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కూచిపూడి రోడ్ లో నిర్మించిన చెత్త సంపద కేంద్రం పరిశీలించి సిబ్బంది ద్వారా దాని వివరాలు సేకరించారు. సచివాలయ సిబ్బందితోపాటు పంచాయితీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం. ఎస్.ఎస్ .మూర్తి పాల్గొన్నారు.

స్పందనకు వందనం!

విశాలాంధ్ర, అవనిగడ్డ : అధికారులు వార్తకు స్పందించారు. తొలగిస్తారా ? తల వంచుతారా అన్న శీర్షిక 13 వ తేది సోమవారం పత్రికలో వెలవడగా అధికారులు సాయంత్రానికి స్పందించి రాత్రి సమయంలో ప్రత్యేక క్రేయిన్ ను ఏర్పాటు చేసి బడ్డీ కొట్టును తొలగించారు. రిజిష్టర్ కార్యాలయం వద్ద ఫినిషింగ్ ను సయితం తొలగించి శుక్రవారం రాత్రి ఆక్రమణ దారులు బడ్డీ కొట్టును ఏర్పాటు చేశారు. శని, ఆదివారాలు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినములు కావడంతో ఆక్రమణ చేసుకుందాం అనే ఆశలను పత్రిక అడియాశలు చేసింది. ఆక్రమణ దారులు బడ్డీ కొట్టును ఏర్పాటు చేశారు అనే వార్త వెలువడటంతో పంచాయితీ అధికారులు స్పందించి బడ్డీ కొట్టును తొలగించి ఏ విధమైన ఆక్రమణలు జరిగిన సహించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఆక్రమణ వార్త ను ప్రచురించిన పత్రికకు పలువురు అభినందనలు తెలిపారు.

మద్యపానం, ధూమపానం విడనాడండి...

ఆరోగ్యంగా జీవించండి

వీరులపాడు, పెనుగంచిప్రోలులో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

విశాలాంధ్ర-వీరులపాడు: మద్యపానం, ధూమపానం, గుట్కాలు విడనాడి ఆరోగ్యంగా జీవించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దీపిక రెబెల్లో అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో కలిసి పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ దీపిక రెబెల్లో మాట్లాడుతూ, ప్రతి నెలా 14 న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఏదో ఒక హెల్త్ థీమ్‌పై కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో సైకిల్ ఫర్ హెల్త్ అనే కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన పెంచే విధంగా ప్రభుత్వం అప్రమత్తం చేస్తుందని చెప్పారు. చిన్న పిల్లల్లో క్యాన్సర్ కారకాలు అయిన జంక్ ఫుడ్ తీసుకోకూడదని తెలియజేసారు. పి.హెచ్.సి వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు ...

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : ఆయుష్మాన్ భారత్, సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమములో భాగంగా పెనుగంచిప్రోలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ ఇందిర , సి హెచ్ .సుజని , సర్పంచ్ వేల్పుల పద్మకుమారి.ఎం ఎల్ హెచ్ పి ఈ ఎం లు,ఎ ఎన్ ఎం లు. ఆశ వర్కర్లు. పాఠశాల విద్యార్థినిలు పురవీధుల్లో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ క్యాన్సర్ వల్ల వచ్చే అనార్థాలపై అవగాహన కల్పించారు.

మండలంలోని అనిగండ్లపాడులో క్యాన్సర్ నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ బి.జ్యోతి బ్రహ్మం. పి హెచ్ సి సిబ్బంది. ఎ ఎన్ ఎం లు. ఆశ వర్కర్లు. విద్యార్థిని వి ద్యార్థులు పాల్గొన్నారు.

గన్నవరం...

విశాలాంధ్ర, గన్నవరం: మండలంలోని ఆత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎం.పీ.పీ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కలిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. షుగరు, బి. పి., గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా ఉండేందుకు గాను ప్రతీ ఒక్కరూ సైకిల్ తొక్కుదాం ఆరోగ్యం ఉందాం అనే నినాదాలు చేస్తూ ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు. వడ్లమూడి సరోజిని, భూతపాటి ఎస్తెరమ్మ , జి.వి.వి. శేషగిరిరావు , సాయి బాబు , బి మనోహర్ రెడ్డి ,అంగన్వాడీ టీచర్స్, వాలంటీర్లు, పాల్గొన్నారు.

లింగాలపాడు...

నందిగామ, విశాలాంధ్ర రూరల్: ఆయుష్మాన్ భారత్ లో భాగంగా సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని పెద్దవరం గ్రామపంచాయతీలో లింగాలపాడు ప్రాథమిక వైద్యశాల వైద్యుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.

ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని, పొగాకు వాడకం మానుకోవాలని,కాన్సర్ బారిన పడకుండా ఉండాలని, యోగాచేయండి,ఆరోగ్యంగా జీవించాలని,కాన్సర్ పై - యుద్ధం-మనందరి బాధ్యతగా ప్రతి ఒక్కరు వ్యవహ రించాలని కోరారు.

వైద్యురాలు అనీ నవీన,బిక్షాలు, సరోజిని,పద్మ, చిన్నదేవి, ఎంపీటీసీ నాగేశ్వరరావు హైస్కూల్ విజయలక్ష్మి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నియంత్రణకు వ్యాయామం అవశ్యం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : క్యాన్సర్ నియంత్రణకు శారీరక వ్యాయామం తప్పనిసరని, వ్యాధికి కారణమైయ్యే జంక్‌ఫుడ్స్ అలవాట్లకు దూరంగా ఉండాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని మంగళవారం గురునానక్ సమీపంలోని ఏపీఐఐసీ కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల్లో నానాటికి తగ్గుతున్న వ్యాధి నిరోధక శక్తి కారణంగా అధిక శాతం మంది క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారన్నారు. ముఖ్యంగా విపరీతమైన మానసిక, శారీరక ఒత్తిడితో పాటు ఆహారపు అలవాట్లు క్యాన్సర్ వ్యాధికి కారణమవుతున్నాయన్నారు. జంక్‌ఫుడ్స్ వాడకం అనారోగ్యమని తెలిసి కూడా ప్రజలు వాటిని కొనసాగించటం సరైంది కాదన్నారు. ప్రతి రోజు వాకింగ్, రన్నింగ్, సైకిలింగ్, యోగా వంటి వ్యాయామాలు చేస్తుంటే వ్యాధికి దూరంగా ఉండే అవకాశముందన్నారు. చిరు ధాన్యలు, పప్పు దినుసులు, కూరగాయలు, ఆకు కూరలు వంటి పౌష్టికాహారన్ని తీసుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించుకోవాలని తెలిపారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల జీవన విధానంలో వస్తున్న మార్పుల కారణంగా క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. అవగాహనతో 70 శాతం మంది

క్యాన్సర్ వ్యాధిని తొలి దశలో గుర్తించి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

క్యాన్సర్ వ్యాధిపై అపోహలను తొలగించి మానసిక స్థైర్యాన్ని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్సర్ చికిత్సకు ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకుంటుందన్నారు. తొలుత క్యాన్సర్ వ్యాధి నివారణపై ప్రచార వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. డిప్యూటి మేయర్ బెల్లం దుర్గ, అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.సుబ్బారావు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జీ.సమరం, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ సుమన్, డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ ఉషారాణి, డీఐవో డాక్టర్ అమృత, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, డీపీఎంవో డాక్టర్ నవీన్, స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కిరణ్, డాక్టర్ సుబ్బామణ్యం ఎసీపీ ఖదార్‌బాష, పటమట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తిరువూరు

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణపై అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. రాజుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మునుకుళ్ళ, వావిలాల శివారు రాజుగూడెం, చౌటపల్లి పీహెచ్ సీ పరిధిలోని ఆంజనేయపురంలో విద్యార్థులు, ఆరోగ్య కార్యకర్తలు ప్లకార్డులు, బ్యానర్లతో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు వివరిస్తూ ప్రదర్శన జరిపారు. రాజుగూడెం పిహెచ్ సీ వైద్యాధికారి నరసింహ నాయక్, ఎంపిహెచ్‌ఈవో ఎం శ్రీధర్, శారా, ఆంజనేయపురం సర్పంచ్ మామిడి కుటుంబరావు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

హృదయాలను పరవశింపజేసిన సినీ గాన రవళి

విశాలాంధ్ర, విజయవాడ కల్చరల్: జెపి అండ్ రాజ్ స్వరాంజలి ఆర్కెస్ట్రా 33వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం కౌతాపూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి ఆణిముత్యాలైన చిత్ర గీతాలతో శ్రోతల హృదయాలను పరవశింపజేశాయి. ఆదిరాల జయప్రభు రథసారథ్యంలో స్వాతి, రత్నకుమారి, అమలారాణి, రూపశ్రీ, దేవిడ్ రాజు, ఒమ్మి రామశంకర్, సయ్యద్ అలీ,సురేష్, ఆదిరాల జయప్రభు,పి శ్రీనివాసరావు, జోషి, గిరివరప్రసాద్, రామానుజాచార్యులు తదితరులు నెల్లూరి నెరజాణ, తనివి తీరలేదే, నీకోసం వెలిసింది ప్రేమ మందిరం, గీతా ఓ గీతా, పిలిచిన మురళికి, సామజవరగమన, ప్రేమ లేదని ప్రేమించరాదని వంటి అలనాటి మేటి పాటలను రసరమ్యంగా పాడి శ్రోతలను తన్మయులను చేశారు. సువర్ణ రాజు పర్యవేక్షించగా వ్యాఖ్యాతగా విజయలక్ష్మి పరుచూరి వ్యవహరించారు. అతిథులుగా కొప్పరపు వెంకట బలరామకృష్ణమూర్తి, నిడుమోలు రమా సత్యనారాయణ, ప్రసూన రామన్,చింతకాయల చిట్టిబాబు, ఎం వెంకటపతి, మద్దెల శ్యాంప్రసాద్,జిలాని ఖాన్ తదితరులు మాట్లాడుతూ కళాకారులను అభినందిస్తూ సినీ సంగీత విభావరులు భాషా వికాసాన్ని కలిగించటమే కాక సంగీతం ఉత్కృష్టతను చాటుతాయని తెలిపారు.

అమర జవాన్లకు ఘన నివాళి

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : స్థానిక పంచాయితీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అధ్వర్యం లో అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ నేడు భరతమాత ముద్దుబిడ్డలు, పుల్వామా భీకరదాడిలో దేశంకోసం ప్రాణాలను అర్పించారని, ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వీర భారత సైనికుల మరణం వృధా కాదని, వారి త్యాగం భరత జాతి మరవదని, వారి త్యాగానికి దేశం ఎప్పటికి రుణపడి ఉంటుంది అని తెలిపారు. కార్యదర్శి జి. శ్యాంబాబు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందరెడ్డి హత్య కేసు నిందితులను కోర్టులో నిలబెట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వివేకానంద రెడ్డి హత్య కేసులో పాత్రధారులు, సూత్రధారులను జ్యాపం లేకుండా సిబిఐ కోర్టు బోనులో నిలబెట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో చిట్టినగర్ సెంటర్ లో జగనాసుర రక్త చరిత్ర పుస్తకం ఆవిష్కరణ చేశారు. టీడీపీ నాయకులు ఎమ్ఎస్ బేగ్, రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి వెంకట వెంకట రాధాకృష్ణ మాట్లాడుతూ వివేకా హత్యలో కేసులో విషయాలను జగన్మోహన్‌రెడ్డి చెప్పాలని రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో హత్యా రాజకీయాలకు తెర దింపాలని కోరారు. భోగవల్లి నాగబాబు, పిళ్ళా సుదర్శన్, రావూరి సత్యనారాయణ, పునుగుపాటి చిన్న సుబ్బయ్య, షేక్ సుభాని, దేవరకొండ చక్రవర్తి,నీలం మనోజ్, కుప్పల గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి పుణ్యస్నానాలకు ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈ నెల 18న మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పుణ్య స్థానాలను అచరించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి పుణ్య స్నానాల ఏర్పాట్లపై కలెక్టర్ స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కృష్ణానదీ తీర ప్రాంతాల్లో పుణ్య స్నానాలు అచరించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారన్నారు. పున్నమి ఘాట్, భవాని ఘాట్, దుర్గా ఘాట్, వీఐపీ ఘాట్లతో పాటు గొల్లపూడి, తుమ్మలపాలెం పవిత్ర సంగమం వద్ద భక్తులు స్నానం అచరించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, కనకదుర్గ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ రమ, మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమీషనర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంగా వీరులపాడునే కొనసాగించాలి

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడు లోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 61వ రోజుకు చేరాయి. వట్టికొండ చంద్రశేఖరరావు,షేక్ మహబూబ్ సుభాని,బాణావత్ రాము,చేకూరి వెంకటాద్రి నాయుడు, గద్వాల కృష్ణారావు పాల్గొన్నారు. మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు న్యాయ పోరాడానికైనా సిద్ధం అని తెలిపారు.

రూ.11,720 జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్థానిక సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయంలో మెజిస్ట్రేట్ యు.రామమోహన్ సమక్షంలో నిర్వహించిన మునిసిపల్ కార్పొరేషన్ మొబైల్ కోర్టులో మంగళవారం వివిధ సెక్షన్ల క్రింద నమోదయిన 41 కేసులకు విచారించారు. ఆయా కేసుల్లోని వ్యాపారులు, స్థానిక ప్రజలు, పశువుల యజమానులు, కార్పొరేషన్ నిబంధనలు అతిక్రయించి వీధుల్లో, డ్రెయిన్లలో చెత్త వేసే వారిపై నేరం రుజువు కావటంతో ఆయా కేసుల్లో న్యాయమూర్తి పలువురికి రూ.11,720 జరిమానా విధించటతో పాటుగా వారికి కౌన్సలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ యు.సృజన, ఏఎంఓహెచ్ వీ.రామకోటేశ్వరరావు, శానిటరీ సూపర్‌వైజర్ నవ కిషోర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

పంట వివరాలు సరి చూసుకోవాలి

విశాలాంధ్ర-వీరులపాడు: రైతులు పంట వివరములు పూర్తిగా పరిశీలించిన తర్వాతే ఈ-కేవైసీ రసీదు పొందవలెనని రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ జాయింట్ డైరెక్టర్ పి.పద్మజ మంగళవారం రైతులకు సూచించారు.వీరులపాడు మండలం చౌటపల్లి గ్రామములో ఈ రబీ 2023 సీజన్ లో జరిపిన ఈ-క్రాప్ లో పొందుపరిచిన విషయములను క్షేత్ర స్థాయిలో వాస్తవాలను పరిశీలించి వాటిని ధృవీకరించుకోటానికి సూపర్ చెక్ లో భాగముగా రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయము నుండి జాయింట్ డైరెక్టర్ పి.పద్మజ , తన సిబ్బందితో పరిశీలించారు .ఈ కార్యక్రమములో నందిగామ వ్యవసాయ సహాయకుడు రమణ మూర్తి ,వ్యవసాయ అధికారి జోగేంద్ర ప్రసాద్,గ్రామ రెవెన్యూ అధికారి నాగమణి,గ్రామ వ్యవసాయ సహాయకులు రాణి ,ఉప సర్పంచ్ కోట సంగయ్య మరియు రైతులు పాల్గొన్నారు .జాయింట్ డైరెక్టర్ వరి,మొక్కజొన్న తదితర పొలాలను సందర్శించారు. ఈ క్రాప్ చేసుకున్న వరి రైతులు తప్పనిసరిగా సాగు రకము నమోదు చేసుకోవడం ద్వారా వరి కొనుగోలులో సులభం గా వుంటుందని అన్నారు. మెట్ట పంటల పత్తి , మిరప పంటలకు నీటి వసతిని సరిగా చూసుకోవాలని తెలిపారు.వ్యవసాయ రంగంలోనీ అన్ని ఆర్థిక ప్రయోజనాలు పొందుటకు ఈ-క్రాప్ ద్వారా పంట నమోదు మరియు ఆ వివరములను ఈ-కేవైసీ ద్వారా ధృవీకరించు కోవడం తప్పనిసరి అని తెలిపారు. పుల్ల శనగ కోతకు సమీపించిందని త్వరగా మార్క్ ఫెడ్ ద్వారా శనగ కొనుగోలు కేంద్రాలు పెట్టాలని రైతులు కోరారు.

చోరికి విఫలయత్నం

విశాలాంధ్ర-వీరులపాడు: జుజ్జూరు గ్రామం లో సోమవారం అర్ధరాత్రి నిత్య సహాయ మాత గ్రోటో వద్ద మేరీ మాత విగ్రహం పాదాల వద్ద గల కానుకల హుండీ ని పెద్ద రాయితో బద్దలు కొట్టేందుకు దుండగుడు ప్రయత్నం చేయగా అటుగా వెళుతున్న స్థానికుడు చూసి కేకలు వేయడంతో దొంగని పట్టుకున్నారు. నికులు పోలీసులకు సమాచారం అందించి దొంగను అప్పగించారు.

ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

15న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, 17న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్
26 నుండి మార్చి 7వ తేది వరకు జనరల్ ప్రాక్టికల్స్
మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు థీరి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 15వ తేది ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, 17వ తేది ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వ తేది నుండి మార్చి 3వ తేది వరకు ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 16 సెంటర్లలో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు మొదటి సంవత్సరం 830 మంది, రెండవ సంవత్సరం 903 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. 26వ తేది నుండి మార్చి 7వ తేది వరకు జనరల్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 112 సెంటర్లలో నిర్వహించే జనరల్ ప్రాక్టికల్స్‌కి 20,145 మంది ఎంపీసీ విద్యార్థులు, 5089 మంది బైపీసీ విద్యార్థులతో కలిపి మొత్తం 25,234 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. మార్చి 15వ తేది నుండి ఏప్రిల్ 4వ తేది వరకు 86 కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు థీరి పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పబ్లిక్ పరీక్షలకు మొదటి సంవత్సరం 38,660 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 31,396 మంది విద్యార్థులు మొత్తం 70,056 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేసేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష ప్రశ్నపత్రాలు భద్రత, పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటుతో పాటు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రానికి ఒక ఛీఫ్ సుపరింటెండెంట్‌ను నియమించడంతో పాటు 23 మంది కస్టోడియన్ అధికారులు, రెండు ఫ్లైయింగ్ స్కాడ్‌లు, రెండు సిట్టింగ్ స్కాడ్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు సుమారు 3500 మంది ఇన్విజలేటర్లను నియమించాల్సి ఉందని ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రీజనల్ ఇంటర్మీడియట్ అధికారికి సూచించారు. విద్యార్థులు సకాలంలో చేరుకునేలా ఆర్‌టిసీ బస్సు రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, రీజనల్ ఇన్‌స్పెక్షన్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి పీ.రవికుమార్, డీఇవో సీవీ.రేణుక, హైపవర్ కమిటీ మెంబర్ విజయశ్రీ, డీఇసీ మెంబర్లు ఎం.శ్రీరామముర్తి, కే.యోహన్, టీ.ఆర్యపతి ఒకేషనల్ డీఇసీ మెంబర్ కే.విష్ణుకాంత్ పాల్గొన్నారు.

ప్రజా, సరుకు రవాణాలో రైల్వేలు కీలకం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : దేశంలోని ప్రతి ప్రాంతాన్ని కలుపుతూ ప్రజల రవాణా-సరుకు రవాణాలో రైల్వే కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర ఈశాన్య ప్రాంత సంస్కృతి, పర్యాటకం -అభివృద్ధి శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు.మంగళవారం విజయవాడ రైల్వేస్టేషన్‌లోని నెం.1ప్లాట్‌ఫామ్ నుండి ధర్మవరం-మచిలీపట్నం వరకు పొడిగించిన రైలును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైలు నెం 17215/17216 విజయవాడ- ధర్మవరం- విజయవాడ మధ్య నడుస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలును మచిలీపట్నం వరకు పొడిగించటమైందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రాష్ట్రాల సమగ్రాభివృద్ధి అభివృద్ధి చెందుతున్నాయన్నారు.సబ్‌కా సాథ్-సబ్కా వికాస్-సబ్కా విశ్వాస్-సబ్కా ప్రయాస్ సూత్రంతో ముందుకు సాగుతుందన్నారు.ధర్మవరం-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌ను మచిలీపట్నం వరకు పొడిగించడం వల్ల రాయలసీమలోని ముఖ్యమైన నగరాలకు కనెక్టివిటీ కల్పించడం ద్వారా కృష్ణా,కోస్తా జిల్లాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకురుతుందన్నారు. ఈ అర్థిక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 8406 కోట్లు కేటాయించారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం సికింద్రాబాద్ -విశాఖపట్నం మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టామన్నారు. మచిలీపట్నం-తిరుపతి నుంచి కొత్త రైలును ప్రవేశపెట్టడం, విజయవాడ-షిర్డీలను మచిలీపట్నం వరకు పొడిగించడం, విమానాశ్రయాలతో సమానంగా విజయవాడ, రాజమండ్రి, గూడూరు స్టేషన్‌ల పునరాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఎంపీ వి.బాలశౌరి మాట్లాడుతూ కోస్తా జిల్లా ప్రజల అవసరాలను తీర్చడానికి తెనాలి-మచిలీపట్నం రైల్వే లైన్ సెగ్మెంట్‌ను అభివృద్ధి చేయడానికి మచిలీపట్నం నుండి తిరుపతికి కొత్త రైలును ప్రవేశపెట్టాలని ఆయన కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి ,డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు,ఏడిఆర్‌ఎంలు ఎమ్.శ్రీకాంత్ (ఆపరేషన్స్), డి.శ్రీనివాసరావు(మౌలిక సదుపాయాలు), డివిజన్ సీనియర్ డిసిఎం వి.రాంబాబు,డిఈఎన్ (తూర్పు) కె. శ్రీధర్,సీనియర్ డిఈఈ టి.సురేష్ పాల్గొన్నారు.

పాఠ్యాంశాల్లో భావనాధారిత భోదన అవశ్యం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సబ్జెక్టులపై పట్టు సాధించేందుకు భావనాధారిత(కాన్సెప్ట్ బేస్) విద్యాభోదనతో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. స్థానిక రాధనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం కలెక్టర్ సందర్శించి ఇంటర్ విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోదనను పరిశీలించారు. జువాలజీ, బోటని సబ్జెక్టులపై కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాదానాలను రాబట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు అందిస్తున్న భోదన సంతృప్తి కరంగా ఉన్నప్పటికి పాఠ్యంశాలపై భావనాధారిత(కాన్సెప్ట్ బేస్) భోదన అందించాలన్నారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగినప్పుడు బృందంగా సమాదానాలు ఇస్తున్నారే కాని, అదే వ్యక్తిగతంగా ఒక్కొక్కరిని ప్రశ్నించినప్పుడు సరైన సమాదానం చెప్పడంలో తడబడుతున్నారన్నారు. దీన్ని అధిగమించి పాఠ్యాంశాలపై పట్టు సాధించేలా భావనాధారిత విద్యా భోదన అవసరమన్నారు. అదనపు క్లాసులు నిర్వహించి సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక భోదన అందించి మంచి ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సబ్జెక్టుల్లో ప్రతిభ కనపరిచే విద్యార్థులు వారు నేర్చుకున్న పాఠ్యాంశాలను మిగిలిన విద్యార్థులకు భోదించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించేలా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ సీఎస్ఎస్ఎన్.రెడ్డి, కే.బాలరాజు, ఎం.నిర్మలజ్యోతి, కే.శేఖర్‌బాబు, డీ.సంధ్యారాణి స్థానిక తహశీల్దార్ సీహెచ్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి - నందిగామ
ఓ ఎస్ 16/ 2021

బిట్వీన్:
వట్టి కొండ శ్రావ్య - వాది
1. గొల్లపూడి రామ తారకం, వైఫ్ ఆఫ్ అప్పారావు, (లేటు) విజయవాడ.
2 గొల్లపూడి రాజేష్ సన్నాఫ్ అప్పారావు, విజయవాడ
3 బొడ్డపాటి చైతన్య డాటర్ ఆఫ్ అప్పారావు, విజయవాడ - ప్రతివాదులు

పై నెంబరు దావాలో వాది ప్రతివాదుల పై రూ 18,62,400/- లు రాబట్టు కొనుటకు దావా దాఖలు చేయగా సదరు ప్రతివాదులు, సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచుండగా పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం సదరు దావా ప్రతివాదుల హాజరు నిమిత్తం ది 24-02-2023 న వాయిదా ఉన్నది. కావున పై దావాలోని ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట ది 24-02-2023 న ఉదయం 10 గంటలకు హాజరై తమ అభ్యంతరములను తెలియజేయవలసిన దనియు, లేనియెడల మీ పరోక్షమున దావా విచారించబడుననియు, ఇందుమూలంగా తెలియజేయడమైనది/

మన్యం నారాయణరావు
నందిగామ అడ్వకేట్- నోటరీ
14-02-2023. 9490952102

In the Court Of the 12th Addl District Judge Cum Motor Vehicle Accident Claims Tribunal at Vijayawada
M.V.O.P.No: 138/2020

Between :
Pattipati Dinesh Kumar - Petitioner
And
M. Uma Maheswari & 2 Others - Respondents
To,
Pilla Siva Nagaendra, S/o. Pilla Nuka Raju , Privions Insurance of Car Beaing No : AP 31 AE 1111, R/o. D.No: 63-3-7, Patamatalanka Road, Patamata Vijayawada - Respondent No:-2

పై నెంబరు పిటిషన్‌లోని 2వ రెస్పాండెంట్ అయిన మీరు పై కోర్టు వారి ఎదుట హాజరు నిమిత్తము ది.2-3-2023న వాయిదా అయి వున్నది కావున మీరు ది. 02-03-2023 న ఉదయం 10.30 గంIIలకు స్వయముగా గాని, న్యాయవాది గాని ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెనని లేని యెడల పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

// బై కోర్టు ఆఫ్ ఆర్డర్//
కె.మణికుమార్
పిటిషనర్ తరపు న్యాయవాది,
విజయవాడ, సెల్ : 9391340034

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OFCHITS AT VIJAYAWADA
Dispute/ACP. No. 215 of 2021
Between:
SRI SAI ANJANA CHIT FUNDS INDIA PVT.LIMITED
Vijayawada Branch, rep. by It's Legal officer/Regional Manager, Nampally Chandra Sekhar, Son of Venkanna. ... DISPUTANT
And
Baduga SeshagiriRaoand others ... OPPONENTS
To,
1). Badugu Seshagiri Babu, Son of Shobhanachalam,Resident of D.No. 1-130, Pathapadu Village, Agiripalli Mandal Krishna dt. ..... (Opponent No. 1)
2) Ankem Krishna Rao, S/o Venkaiah, R/o D.No. 40-27-93/3, 2nd Floor, Plot No. 8, NTR Circle, Snehalatha Towers, Patamata, Vijayawada-10. ....(Opponent No.2
3).Mareedu Siva Sankar, Son of Samba Siva Rao, Resident of D.No. 1-9, Chalivendra Palem Village, ... (opponent No: 4)
4) Mareddy Sujatha, Wife of Sitha Rami Reddy, Resident of D.No. 2-8-49, Rama Raja Nagar Street, Labour Colony, Near Maszid, Vidhyadharapuram, Vijayawada. .... (Opponent No. 6) No1,2,4and 6 .opponents
Please take notice that the above Claim Petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to 03-03-2023 for your appearance. So you are here by requested to appear before the Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 55-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on 03-03-2023 at 10-30 A.M. in person, failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Deputy Registrar of Chits,Vijayawada)
T. Anjaneyulu
, Advocate,Gandhi Nagar, Vijayawada-3 Cell:-9346787250
Date of Adjournment: 03-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT VIJAYAWADA
Dispute/ACP. No. 27 of 2021
Between:
SRI SAI ANJANA CHIT FUNDS INDIA PVT.LIMITED
Vijayawada Branch, rep. by It's Legal officer/Regional Manager, Nampally Chandra Sekhar, Son of Venkanna. ... DISPUTANT
AND
Vemula Venkata Ramana Rao and others ... OPPONENTS
To,
1).Badugu Seshagiri Babu, Son of Shobhanachalam,Resident of D.No. 7-127/1, Vivek Wines, Kanchikacharla, Krishna District.... (Opponent No. 2)
Please take notice that the above Claim Petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to 03-03-2023 for your appearance. So you are here by requested to appear before the Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 55-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on 03-03-2023 at 10-30 A.M. in person, failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Deputy Registrar of Chits,Vijayawada)
T. Anjaneyulu
, Advocate,Gandhi Nagar, Vijayawada-3 Cell:-9346787250
Date of Adjournment: 03-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS, AT VIJAYAWADA Dispute/ACP. No. 28 of 2021
Between:
SRI SAI ANJANA CHIT FUNDS INDIA PVT.LIMITED
Vijayawada Branch, rep. by It's Legal officer/Regional Manager, Nampally Chandra Sekhar, Son of Venkanna. .... DISPUTANT
AND
Anumakonda Krishna Mohan and others ... OPPONENTS
To,
1). Anumakonda Krishna Mohan, S/o Raju, R/o D.No.23-63, NSC Bose Nagar, Kandrika, Vijayawada-15. ....(Opponent No. 1)
2). Poranki Azad Varma, S/o Raju Babu, R/o D.No. 48-19-5/A,Flat No. 102, R.R.S.A. Infra Rama Chandra Nagar,Beside Reshma Towers,Vijayawada-2 ....(Opponent No. 4)
3).Anumakonda Radhika, W/o Krishna Mohan, R/o D.No. 23-63, NSC Bose Nagar, Kandrika, Vijayawada-15.. (Opponent No. 5) (Opponent No.1, 4 and 5)
Please take notice that the above Claim Petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to all of you and posted the case to 03-03-2023 for your appearance. So you are here by requested to appear before the Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 55-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on 03-03-2023 at 10-30 A.M. in person, failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble Deputy Registrar of Chits,Vijayawada)
T Anjaneyulu
Advocate, Gandhi Nagar, Vijayawada-3,Cell:-9346787250
Date of Adjournment: 03-03-2023

ఆగస్టు 22న కేబీఎన్‌లో ద్విసహస్ర పద్యగళార్చన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆదికవి నన్నయ్య మహాభారతం రాసి వెయ్యి సంవత్సరాలు అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో ఆగస్టు 22వ తేదీన ద్వి సహస్ర పద్యగళార్చనను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు తెలిపారు. ఈ సందర్భంగా 108 పద్యాలను ఎంపిక చేసి విద్యార్థులతో ఒకే సారి పద్య పఠనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపిక చేసిన పద్యాల సంకలన పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మంగళవారం ఆవిష్కరించారని తెలిపారు. అలాగే కళాశాలలో జరిగిన ద్విసహస్ర పద్యగళార్చనకు వెంకయ్యనాయుడను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ నన్నయ రాసిన మహాభారతం కేవలం ఇతిహాస గ్రంథం మాత్రమే కాదని, తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలు, నైతిక, ఆధ్యాత్మిక విలువల సమాహారంగా ఉంటుందని వివరించారన్నారు. వెంకయ్యనాయుడు కలిసిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు, తెలుగు అధ్యాపకులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మంగళవారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏలూరు గన్‌బజార్‌కు చెందిన షేక్.రీజ్వాన్(32), రఫీ(23)లు తన ద్విచక్రవాహం పై విజయవాడ నుండి ఏలూరు వెళ్తున్న సమయంలో నిడమనూరు ఫ్లూడ్ ప్లాజ్ సమీపంలో వేగంగా వచ్చిన కారు వెనుక నుండి ఢీకొట్టింది. ద్విచక్రవాహం నడుపుతున్న రీజ్వాన్ అక్కడిక్కడే మృతి చెందగా, రఫీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పటమట పోలీసులు వివరాలను సేకరించారు. మృతి చెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కారు నడిపిన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్కూటర్ జూమ్ 110 సీసీ...

విశాలాంధ్ర - వన్‌టౌన్ : ప్రపంచ టూవీలర్ నెం.1 కంపెనీ హీరో మోట్‌కార్ప్ ఆథరైజ్ డీలర్ సాయి స్వర్ణిక మోటార్స్, కానూరు హీరో షోరూంలో మంగళవారం సరికొత్త స్కూటర్ జూమ్ 110సిసి వాహనాన్ని విడుదల చేసింది. యువతను దృష్టిలో పెట్టుకొని వారికి ఉపయోగపడే అత్యాధునిక అడ్వాన్స్ టెక్నాలజీ ఈ జూమ్ స్కూటర్‌లో మొట్టమొదటిసారిగా కార్నర్ బేండింగ్ లైట్స్, బ్లూటూత్ కనక్టవిటీ, డిజిటల్ స్పిడోమీటర్, ఏరో డైనమిక్ డిజైన్, సైడ్ స్టాండ్ ఇండికేటర్, ఐబిఎస్ టెక్నాలజీతో సరికొత్త హంగులతో గౌరవనీయులు పెనమలూరు సీఐ గోవిందరాజులు గారి చేతులమీదుగా కానూరు హీరో షోరూంనందు కస్టమర్స్ సమక్షంలో అద్భుతంగా ఆవిష్కరించబడినది. జూమ్ స్కూటర్ ఎక్స్‌షోరూం విలువ 76,499/- బుకింగ్ ఆరంభం అయినవి. టెన్స్‌రైడ్ సదుపాయం ఈ రోజు నుండి షోరూం వద్ద ఉందని, ప్రతి ఒక్కరు ఈ టెన్స్‌రైడ్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని షోరూం మేనేజర్ శ్రీనివాస్ అన్నారు.

దోసపాడులో ఆంజనేయుడి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర, పెదపారుపూడి: మండలంలోని దోసపాడు గ్రామములో వేంచేసియున్న అభయ ఆంజనేయస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవములు ఈనెల 15 వరకు జరుగుచున్నందున మండలములోని ఆంజనేయ స్వామి భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ సజ్జ వసంతరావు, ఆ గ్రామ ప్రముఖులు కడియాల కృష్ణారావు (శుద్ధం) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారిని గ్రామపురవీధులలో ఊరేగింపు జరిగించారు. 15వ తేదీ రాత్రి 7 గంటలకు కళ్యాణం జరుగుతోందని అన్నారు. కావూరి రాధాకృష్ణ కృష్ణకుమారి దంపతులచే 16వ తేదీ అన్న సమారాధన జరుగుతుందని వివరించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర, పెడన : నిరుపేద చేనేత కార్మికులకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దేవాంగ యూత్ సేవా సమితి సభ్యులు తెలిపారు. పెడన పట్టణంలో 22వ వార్డుకు చెందిన నక్కిన వెంకటరత్నం గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ సోమవారం మరణించారు. నిరుపేద చేనేత కుటుంబం కావడంతో దేవాంగ యూత్ సేవాసమితిని ఆశ్రయించగా మట్టి ఖర్చుల నిమిత్తం 6000 రూపాయలు సభ్యులు ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఊటుకూరి సుధీర్ కుమార్, కారుపర్తి రామకృష్ణ, ఉట్ల. మల్లికార్జునరావు, యర్రా. సుబ్రహ్మణ్యేశ్వర రావు, వుజ్జి. పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

భవనాలకు అద్దె చెల్లించండి

విశాలాంధ్ర-నందిగామ: అద్దె చెల్లించలేదని యజమాని మైనింగ్ ఆఫీస్ కి తాళం వేసిన ఘటన నందిగామలో మంగళవారం చోటుచేసుకుంది.స్థానిక నందిగామలో గల మైనింగ్ ఆఫీసు (గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయం) బందరు తరలిపోవడంతో యజమానికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఖాళీ చేస్తుండగా బిల్డింగ్ యజమాని ఆఫీస్ ఖాళి చేస్తున్న విషయం నాకు సమాచారం ఇవ్వాలి కదా అని మైనింగ్ అధికారులను నిలదీశాడు. ఉన్నత అధికారులకు ఫోన్లో ఫిర్యాదు చేయగా అద్దె బిల్లు వచ్చినప్పుడు ఇస్తామని సమాధానం చెప్పిడంతో కోపగించిన యజమాని అద్దె ఇచ్చే కాళీ చేయండి అని చెప్పి తాళం వేసాడు.నాకు 14 నెలల నుండి ఎటువంటి అద్దె ఇవ్వకుండా, సమాచారం ఇవ్వకుండా ఖాళీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.

హయర్ ఎయిర్ కండీషనర్

సూపర్ సోనిక్ కూలింగ్ ఆప్షన్ తో 10 సెకన్లలో కూలింగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచంలోనే నంబర్ 1 బ్రాండ్ అయిన హయర్ .. భారతదేశంలో కినొచి 5 స్టార్ హెవీ డ్యూటీ ప్రో ఎయిర్ కండీషనర్ సిరీస్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది . కినొచి ఏసీ సిరీస్ సూపర్ కూలింగ్ ఫీచర్ శక్తిమంతమైన పనితీరును అందిస్తుంది . అంతేకాకుండా ఇందులో ఉన్న ఫీచర్స్ ... ఇంటెల్లి స్మార్ట్, హైయర్ స్మార్ట్ యాప్తో కంఫర్ట్ కంట్రోల్ని అందించడానికి ఉపయోగపడుతుంది . వినియోగదారుల కోసం వినూత్న ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంలో హయర్ ఎప్పుడూ ముందు ఉంటుంది . ఇంకా చెప్పాలంటే ఇదే వారి ప్రధాన లక్ష్యం . మారుతున్న పరిస్థితుల దృష్ట్యా వినియోగదారుల డిమాండ్లను తీర్చడానికి బ్రాండ్ నిరంతరం అభివృద్ధి చెందుతోంది. ఈ సందర్భంగా హయర్ అప్లయన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ సతీష్ ఎన్‌ఎస్ మాట్లాడుతు" హయర్లో , మా వినియోగదారుల జీవితాన్ని సులభతరం,మరింత సౌకర్యవంతంగా చేసే వినూత్న సాంకేతికతలతో కూడిన ఉత్పత్తులను రూపొందించాలని మేము విశ్వసిస్తున్నాము . భారతదేశం తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో ముఖ్యంగా వేసవి కాలం ఎక్కువ ఎండ ఉంటుంది . ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కినొచి 5 స్టార్ హెవీ రూపొందించినట్టు చెప్పారు.

ఉచిత పథకాలతో పార్టీలు గెలవలేవు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టీనగర్): ప్రభుత్వాలు ఉచితంగా సంక్షేమ పథకాలను అమలు చేసినంత మాత్రన అధికారంలోకి రాలేవని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న బుక్‌ఫెస్టివల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమెస్కో ప్రచురించిన 'మోదీ ఎట్ 20 ఏళ్లు స్వపించాడు సాధించాడు' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య శత జయంతి ముగింపు రోజు కావటంతో ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మోదీ సాధించిన విజయాలను, ఆయన పని విధానాలను వివరించారు. ఈ సభకు బుక్‌ఫెస్టివల్ కన్వీనర్ డి.విజయకుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ప్రకాష్ జవదేకర్, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవిఆర్ కృష్ణారావు, సీనియర్ పాత్రికేయులు వల్లీశ్వర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పాల్గొన్నారు. అనంతరం మీనాక్షి పబ్లిషర్స్ వారి పుస్తకావిష్కరణ సభ జరిగింది.ముఖ్య అతిథి రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ మందపాటి శేషగిరిరావు టెన్ పిల్లర్స్ ఆఫ్ సక్సెస్ సీక్రెట్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. రెండు సంపుటాలను ఆవిష్కరించటం జరిగింది. శేషగిరిరావు మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని నలుగురు రచించారని, విద్యార్థులకు కాంపిటేటివ్ పరీక్షల సమాచారం కోసం రాశారన్నారు. లక్కిరెడ్డి శివారెడ్డి, డా: అకులేటి లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేయడంపై విజ్ఞాన, సాహితీవేత్తలు అసహనం వ్యక్తం చేశారు.

రాజధానిపై జగన్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టును ధిక్కరించడమే

జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : సుప్రీంకోర్టులో ఉన్న అమరావతి రాజధాని అంశంపై బాధ్యతమైన ముఖ్యమంత్రి హెూదాలో ఉండి జగన్ మాట్లాడడం బాధ్యతారాహిత్యంగా ఉన్నాయి... ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు అటార్నరీ జనరల్‌కు తాను లేఖ రాశాను దానిపై స్పందించారని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు,హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధానిపై జగన్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టును ధిక్కరించడమే అవుతుందన్నారు.ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలో దళిత బిడ్డ,అంధురాలిని కిరాతకంగా హత్య చేసిన ఘటన కలచివేసిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అరాచకాలు,ఆగడాలు పెట్రేగిపోయాయి.ముఖ్యంగా జగన్ ప్రభుత్వంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.మహిళలకు అన్యాయం జరిగితే గన్ను కంటే జగన్ ముందు ఉంటాడని అసెంబ్లీలో బాకా ఊదించుకున్నాడు.సియం నివాసం సమీపంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు,హత్యలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందన్నారు.జగన్ ప్రభుత్వం అంటే నేరస్తులకు భయం లేకుండా పోయింది.తెలంగాణలో ఓ యువతి అత్యాచారం,హత్యకు గురైతే మన ముఖ్యమంత్రి జగన్ దిశ చట్టాన్ని తీసుకు వచ్చారు.

21 రోజుల్లో దిశ చట్టంలో శిక్ష పడుతుందని వైసీపీ నేతలు గొప్పలు చెప్పుకున్నారు.మరి ఎన్నికేసుల్లో నిందితులకు శిక్ష అమలు చేశారో ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. దిశ చట్టానికి దశ లేకుండా పోయింది.రాజమండ్రిలో ఓ దళిత యువతి అత్యాచారానికి గురైతే ఇప్పటి వరకు న్యాయం జరగలేదు తాడేపల్లిలో కిరాతకంగా హత్యకు గురైన దళిత అంధురాలు అయిన యువతికి న్యాయం జరగకపోతే సియం ఇంటిని ముట్టడిస్తాం అన్నారు.బాధిత కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం, 5 ఎకరాల పొలం,ఇంట్లో సభ్యులకు ఉద్యోగం కల్పించాలి. తెలంగాణలో జగన్ సామాజిక వర్గానికి చెందిన వారికి ఏదైనా జరిగితే వారిని పరమర్శిస్తారు.దళిత మహిళలపై అత్యాచారాలు జరిగితే ఎపుడైనా పరమర్శించారా అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు జగన్‌కు దళితులు గుర్తుకురారు.

ఈ ప్రభుత్వం నేరస్తులు,రౌడీషీటర్లు,ఫ్యాక్షనిస్టులను పెంచిపోషిస్తోందన్నారు.సీఎం నివాసానికి దగ్గరలో ఉండే వారికే రక్షణ కల్పించకలేకపోతే ఇక రాష్ట్రప్రజలకి ఏమి రక్షణ కల్పిస్తారన్నారు.జగన్ మా భవిష్యత్ అంటూ మరో కార్యక్రమం చేపడుతోంది ఈ ప్రభుత్వం అటువంటి కార్యక్రమం చేపట్టడానికి సిగ్గుండాలి అన్నారు. యువతీ,యువకులకు ఉపాధి లేకుండా చేయడమా భవిష్యత్ అని ప్రశ్నించారు.కంపెనీలను తరిమేయడమా భవిష్యత్తు రాజధానిని మూడు ముక్కలు చేయడమా భవిష్యత్తు ఎస్సి,ఎస్టీ నిధులు దారి మళ్లించడమా భవిష్యత్తు ఉద్యోగులు దాచుకున్న డబ్బులు దోచుకోవడమా భవిష్యత్తు బటన్ నొక్కడమా భవిష్యత్తు ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడమా భవిష్యత్తు దేనికి జగనన్న భవిష్యత్ ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలన్నారు. గడప గడపకు ఎమ్మెల్యేలు ఏ మొఖం పెట్టుకోని నియోజకవర్గాల్లో తిరుగుతారు రాష్ట్రంలో రోడ్లు సరిగ్గా ఉన్నాయా,ఉపాధి అవకాశాలు ఉన్నాయా గడప గడపకు వెళుతుంటే ఎమ్మెల్యేలను పిల్లలు సైతం ప్రశ్నిస్తూ,చీవాట్లు, చీపుర్లు దర్శనం ఇస్తున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పరసా సురేష్,తదితరులు పాల్గొన్నారు.

హరిదాసు సంస్కృతికి పూర్వ వైభవం తీసుకురావాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : నేటి అధునిక కాలంలో హరిదాసుల సంస్కృతి తెలుగు రాష్టాలలో అంతరించు పోతుందని దానిని కాపాడవలసిన బాధ్యత పాలకులపై ఉందని ఆంధ్ర హరిదాసు అభివృద్ధి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మెండెం లక్ష్మీ నరసయ్య (లక్ష్మణ్) తెలిపారు.దామోదర సంజీవయ్య 102 వ జయంతి సందర్భంగా ఆంధ్ర హరిదాసు అభివృద్ధి సంక్షేమ సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన ఆహా సంక్షేమ సంఘం స్థాపిత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తర తరాలుగా సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ గ్రామాన హరి నామ కీర్తనలతో హరిదాసులు సందడి చేసే వారన్నారు. ప్రస్తుత తరానికి హరిదాసులు అంటే తెలియని పరిస్థితి ఏర్పడిందని విచారణ వ్యక్తం చేశారు. అంతరించిపోతున్న హరిదాసు కళను తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి, భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడటానికి, బాషా అభిమానులు,ప్రభుత్వం కృషిఆ చేయాలని అందుకు తమవంతూ పాత్ర ఉంటుందన్నారు. ఆంధ్ర హరిదాసు అభివృద్ధి సంక్షేమ సంఘం ద్వారా రాష్ట్రంలో ఉన్న హరిదాసులను ఏకతాటిపై తీసుకువచ్చి వారి అభివృద్ధికి పాటుపడటానికి కృషి చేస్తామన్నారు.జిల్లాస్థాయి, మండల స్థాయి గ్రామస్థాయిలో కూడా ఆహా సంక్షేమ సంఘం యొక్క కమిటీలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.హరిదాసు లు అనేక ఆర్థికపరమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందివ్వాలన్నారు.అలానే మాలదాసు, మాలదాసరి, ప్రక్కన హరిదాసు అని కూడా చేర్చి గెజిట్లో పొందుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఆహా ఉపాధ్యక్షులు కొరివి పుల్లారావు కార్యదర్శి చెవుల నాగరాజు ఉప కార్యదర్శి దాసరి ఎర్రన్న కార్యనిర్వాహక కార్యదర్శి తిరువైపాటి వెంకటేశ్వర్లు, కోశాధికారి జోగి తిరుమలరావు బెండెం బాలకృష్ణ పీత వెంకట అప్పారావు దాస్య మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర, గంపలగూడెం. మండలంలోని ఊటుకూరు, కొత్తపల్లి గ్రామ సచివాలయాలను మంగళవారం నాడు స్థానిక తహసిల్దార్ జి. బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి ఆకస్మిక తనిఖీ గావించారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, ఈ సేవా సర్వీసులు, సంక్షేమ పథకాల యొక్క స్కీముల పబ్లిసిటీ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, సర్వే, ఆయుష్మాన్ భారత్ సర్వే, గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న పాలవెలువ మొదలగు పథకాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సచివాలయాల గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జనగణన చేపట్టాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో జనగణన చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలసి విజ్ఞప్తి చేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేసిన నిరసనలు విజయవంతం అయ్యాయని అందుకు రాష్ట్ర ప్రభుత్వం తమవంతూ సహకారం అందించిందన్నారు. ఈ సందర్భంగా జీఎంను కలసి కృతజ్ఞతులు తెలపటంతో పాటు బీసీ ఎదుర్కొంటున సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు. బీసీ లకు చట్టసభల్లో యాభై శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్రంపై వత్తిడి తీసుకురాలని కోరామన్నారు. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ వంటి ఇతర డిమాండ్లపై దృష్టి సారించాలన్నారు.రాష్ట్రంలో జనగణన జరిగితే బలహీన వర్గాలకు మరింత ప్రయోజనం చేకురుతుందని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించి ఇప్పటికే బీసీలకు తాము ఎంతో ప్రాధాన్యత కల్పించామన్నారు.

బీసీలను తాము బలహీనవర్గాలుగా కాకుండా బెక్‌బోన్‌గా గుర్తించామని వారి డిమాండ్లను పరిష్కరించటానికి తాము ఎల్లప్పుడు ముందు ఉంటామని హామీ ఇచ్చారన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో వైసిపి ఎంపిలు తమ గళాన్ని మరింతగా వినిపిస్తామన్నారు.రాజ్యసభ సభ్యులు,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సలహాలు కుడా తీసుకుని ముందుకు సాగుతామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పలువరు బీసీ నాయకులు పాల్గొన్నారు.

చింతలమడ బాధితులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి

విశాలాంధ్ర - చల్లపల్లి : రోడ్డుప్రమాదం జరిగి తొమ్మిది నెలలైనా ప్రభుత్వం నుంచీ ఏవిధమైన సహాయం అందకపోవటం విచారకరమనీ, చింతలమడ దళితులు చేసుకున్న పాపమేంటని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. చల్లపల్లి మండలం చింతలమడ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను మంగళవారం బుద్ధప్రసాద్ పరామర్శించి వారి బాధలు తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలనీ, అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ, చింతలమడలో బాధితుల పరిస్థితి హృదయ విదారకంగా ఉందన్నారు. ప్రమాదం జరిగిన 9 నెలలైనా ప్రభుత్వం నుంచీ ఎటువంటి ఎక్స్ గ్రేషియా, సహాయం అందకపోవటం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించటం ఆనవాయితీగా వస్తుందనీ, చింతలమడ వాసులు ఘోర రోడ్డు ప్రమాదానికి గురైతే వారికి ఎటువంటి సహాయం అందించకపోవటం, నేటికీ ఫించన్లు సైతం అందించలేకపోవటం దారుణమన్నారు. గ్రామంపై కక్షపూరితంగా వ్యవహరించినట్లు అనిపిస్తోందని వాపోయారు. గతంలో అవనిగడ్డ నియోజకవర్గంలో ఉల్లిపాలెం, ఎడ్లంకలో ప్రమాదాలు జరిగినప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచీ సహాయం అందించామని గుర్తుచేశారు. చింతలమడ ప్రమాద బాధితుల వాస్తవ పరిస్థితులు తెలుసుకుని ముఖ్యమంత్రి స్పందించి బాధితులకు అండగా నిలవాలనీ, మరణించిన వారికి ఎక్స్గ్రేషియా, గాయపడిన వారికి సహాయం అందించాలని బుద్ధప్రసాద్ విజ్ఞప్తి చేశారు. న్యాయం చేయించాలన్న ఆలోచన ఎమ్మెల్యేకి ఉండాలనీ, సీఎం దృష్టికి సమస్య తీసుకు వెళితే సహాయం ప్రకటించేవారన్న నమ్మకం తనకుందన్నారు. బాధితులు చెప్పిన విషయాలను బట్టిచూస్తే సీఎం దృష్టికి చింతలమడ దళితవాసుల పరిస్థితిని ఎమ్మెల్యే తీసుకువెళ్లలేదని అర్థమవుతోందని తెలిపారు. ఎన్నో రోడ్డు ప్రమాదాల్లో మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించారనీ, పేదదళితులు చనిపోతే, తీవ్రంగా గాయపడితే ప్రభుత్వం ఎందుకు స్పందించదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి మానవత్వం లోపించిందనీ, ప్రజాప్రభుత్వం.. దళిత ప్రభుత్వమని చెప్పుకోవటం కాకుండా ఆచరణలో చూపించాలని హితవు పలికారు. చంద్రన్న భీమా ప్రవేశపెట్టిన తర్వాత చాలా వరకు బాధితులకు భీమాపరిహారం అందేదనీ, భీమా అందనివారికి సీఎం సహాయనిధి నుంచీ సహాయం అందించేవారనీ, ఈ ప్రభుత్వంలో భీమా ఇంటికి ఒకరికే వస్తోందన్నారు. భీమా వర్తించిన వారికి సైతం ఇంకా భీమాసొమ్ము ఇవ్వలేదని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి పెట్టింది ఎందుకు.. ఇలాంటి పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు సహాయం చేసేందుకేగా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చింతలమడ దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మోర్ల రాంబాబు, యార్లగడ్డ లంకబాబు, పైడిపాముల కృష్ణకుమారి, యార్లగడ్డ శ్రీనివాసరావు, నిడమానూరి దిలీప్ కుమార్ , మాలెంపాటి శ్రీనివాసరావు, జల్లూరి ప్రసాద్, కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, రావి చిట్టి, షేక్ నబీఘోరి, గొరిపర్తి సుబ్బారావు, అడుసుమిల్లి నాగమధు తదితరులు పాల్గొన్నారు

స్టింగ్ నూతన ప్రచారాన్ని ప్రారంభించిన అక్షయ్ కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్టింగ్ నేడు తమ నూతన ప్రచారాన్ని తమ బ్రాండ్ అంబాసిడర్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ తో విడుదల చేసింది. ఈ చిత్రం ఓ కళాశాలలోని రసాయన ల్యాబ్ లో ప్రారంభమవుతుంది. ఇక్కడ చికాకుగా ఉన్న ఓ ప్రొఫెసర్ సైన్స్ ప్రాజెక్టులను సమీక్షిస్తుంటారు . ఒకరి తరువాత ఒకరు విద్యార్థులు తమ వినూత్నమైన ప్రోటోటైప్స్ను సమర్పిస్తుంటారు . అయితే వారంతా కూడా ప్రొఫెసర్ నుంచి ఎలాంటి స్పందననూ అందుకోరు . కోపిష్టి అయిన ప్రొఫెసర్ , అన్ని ప్రాజెక్ట్ లను తిరస్కరిస్తుంటాడు . అలాంటి వాడు కూడా అక్షయ్ కుమార్ స్టింగ్ శక్తితో తీర్చిదిద్దిన తన ప్రాజెక్ట్ రాగానే ఆశ్చర్య పోతాడు . తక్షణమే శక్తిని అందించే స్టింగ్ ను అక్షయ్ కుమార్ ఒక్క గుటక వేయగానే , లేబరేటరీ తలకిందులవుతుంది . ప్రొఫెసర్ను ఆశ్చర్యపోయేలా చేయడమే కాదు , మూగవాడిగానూ మారుస్తుంది . ప్రొఫెసర్ రియాక్షన్ కోసం వేచి చూసిన అక్షయ్ , నవ్వుతూ ప్రొఫెసర్ను హిందీలో ' అబ్ మజా ఆయా సర్ అని ప్రశ్నిస్తాడు . ఇది బ్రాండ్ ట్యాగ్ లైన్ ' ఎనర్జీ బోలే తో స్టింగ్ ' అంటూ ముగుస్తుంది . తద్వారా ఒక్క లైన్లో చిత్రం గురించి చెబుతుంది.

బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన అవసరమని వైసీపీ కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి బలరామ్ అన్నారు. మంగళవారం విజయవాడ బావాజీ పేట హెల్త్ సెంటర్ వద్ద బ్రెస్ట్ కేన్సర్ అవగాహనలో భాగంగా జరిగిన ర్యాలీలో డివిజన్ కార్పొరేటర్ మల్లీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ బ్రెస్ట్ కేన్సర్ నిరోధానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దాని పై అవగాహన ఎంతైనా అవసరం ఉందన్నారు. వైద్యులు సూచనలతో ఆరోగ్యం, ఆహారం తదితర విషయాలను వివరించారు. ఎస్టీ వి ఆర్ స్కూల్ విద్యార్థులు, వైద్యులు హరి చందన, అరుణ కుమారి, భవ్య, ,కొండా య గుంట రాము,లక్ష్మి,సుకన్య,హేమలత పాల్గొన్నారు.

ఎయిమ్స్ హాస్పటల్‌కు ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మంగళగిరిలోని ఎయిమ్స్ హాస్పటల్‌కు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని ఒక ప్రకటనలో డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ పేర్కొంది. విజయవాడ దుర్గాపురం సాంబ మూర్తి రోడ్ మీదుగా మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ వరకు ఆర్టీసీ సిటీ బస్‌ను దేవి నగర్ లో రోడ్లు బాగోలేదని 20ఏ బస్ సౌకర్యంను గత కొంత కాలంగా అధికారులు నిలిపివేశారని,దేవి నగర్ లో రోడ్లు బాగు చేసి ఉన్నారని, ప్రజా ప్రయోజన దృష్టిలో పెట్టుకొని వెంటనే 20ఏ ఆర్టీసీ బస్సు సర్వీస్ ను పునరుద్ధరించాలని కోరారు.

ధనేకుల అధ్యాపకుడికి డాక్టరేట్

విశాలాంధ్ర - విజయవాడ : గంగూరులోని ధనేకుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకుడు పొట్లూరి వెంకట హరిప్రసాద్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేశారు. 'ఎన్‌హాన్సింగ్ క్లౌడ్ డేటా సెక్యూరిటీ యూజింగ్ మెషీన్ లెర్నింగ్ టెక్నిక్స్' అనే అంశంపై డాక్టర్ జి.గంగాధరరావు పర్యవేక్షణలో హరిప్రసాద్ పరిశోధన పూర్తి చేశారు. ఏఎన్‌యూ నుండి డాక్టరేట్ పొందిన హరిప్రసాద్‌ను కళాశాల చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి ధనేకుల వెంకట భవానీ ప్రసాద్, డైరెక్టర్ డీకేఆర్‌కే రవిప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కడియాల రవి, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఆర్.సత్యప్రసాద్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.సౌమ్య, ఇతర బోధనా సిబ్బంది అభినందించారు.

రైళ్ళల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : రైళ్లలో ప్రయాణికుల విలువైన వస్తువులను చోరీలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని ఆర్పీఎఫ్,జీఆర్పీ సిబ్బంది సంయుక్తంగా అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 123 గ్రాముల బంగారు వస్తువులు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్పీఎఫ్ సిఐ టి.చంద్రశేఖరరెడ్డి,జిఆర్పీ సిఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.మంగళవారం వారు మాట్లాడుతూ ఫోర్ మెన్ బంగ్లా సమీపంలోని వించిపేటకు చెందిన బంకి జయప్రకాష్ అనే వ్యక్తి కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. చాలీచాలని ఆదాయం వలన తన విలాసాలకు అటకంగా ఉందని సులభంగా డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో గత నెల రోజుల నుండి రైళ్లలో చోరీలకు పాల్పడుతున్నాడు.దీంతో ఆర్పీఎఫ్,జి.ఆర్.పి సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో మంగళవారం 10 నెంబర్ ప్లాట్‌ఫామ్‌పై అనుమానాస్పదంగా సంచరిస్తున్న జయప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా 6 కేసుల్లో చోరీలకు పాల్పడినట్లు గుర్తించామన్నారు.అతని వద్ద నుండి 123 గ్రాములు బంగారు వస్తువులు,2 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.నిందుతుడిని అరెస్ట్ చేసిన జి.ఆర్.పి సబ్ ఇన్‌స్పెక్టర్ ఖాదర్ హుస్సేన్,ఆర్పిఎఫ్ ఎస్ఐ మకత్ లాల్ నాయక్,సిబ్బంది ఉన్నారు.వారిని అధికారులు అభినందించారు.

ఉపాధ్యాయ సంఘం నేత మృతి

లింగం బాబూరావు (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయసంఘం మాజీ నేత లింగం బాబూరావు(70) అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందారు. చల్లపల్లి మండలంలో వామపక్షవాద కుటుంబానికి చెందిన బాబూరావు ఉపాధ్యాయునిగా విస్సన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో కొన్ని దశాబ్దాలు విధులు నిర్వర్తిస్తూ ఇక్కడే పదవీవిరమణ పొందారు. అనంతరం కుటుంబంతో ఇక్కడే స్థిరపడ్డారు. ఆయన భార్య కేరళాదేవి అదే ప్రాంతానికి చెందిన మరో వామపక్షవాద కుటుంబానికి చెందినవారు కావటం విశేషం. ఉపాధ్యాయునిగా ఒకవైపు బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు ఉపాధ్యాయ సమస్యలపై పోరాట కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. బాబూరావు మరణ సమాచారం తెలుసుకున్న పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయసంఘాల నేతలు, గ్రామ ప్రముఖులు ఆయన మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు.

అంటువ్యాధుల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: అంటువ్యాధుల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ విస్సన్నపేటలో మంగళవారం విద్యార్థులు ప్రదర్శన చేశారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ఈ ప్రదర్శనను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.వెంకటేశ్వరమ్మ, పలువురు ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: నేడు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు మొఘల్‌రాజ్‌పరం సెక్షన్, మహాత్మా గాంధీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం 11కేవీ జమ్మి చెట్టు ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు, మెయింటినెన్స్ నిమిత్తం విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీరు బీవీ.సుధాకర్ ఒక ప్రకటలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపి వేయు ప్రాంతాలు మధు గార్డెన్, ఏఎస్ రామారావు రోడ్డు, శాంతినగర్, జమ్మి చెట్టు సెంటర్, పీవీపీ రోడ్, వుడ్ పేట, బాడవ పేట, వాటర్ ట్యాంక్ రోడ్డు, శిఖామణి సెంటర్, నెహ్రూ నగర్, రామశాస్త్రి వీధి, కస్తూరిబాయి పేట, గిరిపురం, రెడ్ సర్కిల్ ఏరియా తదితర ప్రాంతములు. కావున ఆ ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

బాబాయిని చంపిన చరిత్ర జగన్‌ది: టీడీపీ

విశాలాంధ్ర, గన్నవరం: మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగనాసుర రక్త చరిత్రఈ సందర్భంగా గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుస్తకం ,వాల్ పేపర్ ఆవిష్కరించిన మండల తెలుగుదేశం పార్టీ ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా జగన్ రెడ్డి సొంత బాబాయ్ చంపి మూడు న్నార సంవత్సరాలు అయినా ఇంతవరకు కేసును తప్పు ద్రవ పట్టించి ఎలాంటి కారణం లేని మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ నాయకులు నారా చంద్రబాబునాయుడు చంపించారని అనడం హాస్యాస్పదంగా ఉంది రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం జగన సుర రక్త చరిత్ర పుస్తకాన్ని ప్రారంభించడం జరిగింది. జాస్తి వెంకటేశ్వరరావు, ఆరు ముళ్ళ కృష్ణారెడ్డి, జూపల్లి సురేష్, మండవ అన్వేష్, చిరుమామిళ్ల సూర్యం, చీమలదండు రామకృష్ణ, జాస్తి శేషు, జొన్నలగడ్డ సుధాకర్, తంగిరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధిశాఖ మంత్రి జీ.కిషన్‌రెడ్డిని విజయవాడ ఎమ్.జీ.రోడ్డులోని హోటల్ వివంతలో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. మంత్రి కిషన్‌రెడ్డి విజయవాడ రైల్వే స్టేషన్‌లో ధర్మవరం మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించేందుకు విచ్చేయడం జరిగిందని, ధర్మవరం విజయవాడ ఎక్స్‌ప్రెస్‌ను మచిలీపట్నం వరకు పొడిగించడం వల్ల ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.